## 283 పరిశుద్ధ సమభాక్త్వము

స్తోత్రార్పణ నర్పింతము – జప – ధూపము వేసి కీర్తింతము = పాత్రుం డైన
శ్రీ యేసుఁడు – పరమ – భోజనాంశమైనందున ॥స్తోత్రార్పణ॥

1. కృతజ్ఞతా స్తోత్రంబులన్ – దేవ – కృపార్థంబై చేయుదము = క్షీతి నాతండు
బలి నియ్యఁగాఁ – పుట్టె – నూతనంపు నిబంధన ॥స్తోత్రార్పణ॥

2. పాపము లన్ని హరించెను – మా – ప్రభు వగు యేసు సురక్తము = ఏపుగ
దీనిఁ దలంచుచు – నిఁక – నెన్నఁడు యేసుని భజింతము ॥స్తోత్రా॥

3. చావు నుండి రక్షించెను – స – జీవులలో లెక్కించెను = దేవుని కిఁక
నర్పింతము స – జీవార్పణ బలిగను ॥స్తోత్రా॥

4. పుణ్యరక్త శరీరముల – లోఁ పాలొందు మన మందరము = అన్యులము
కానేరము – దై – వాన్యోన్యంబు నొందినాము ॥స్తోత్రా॥

5. మరణ శ్రమల స్మరింతము – ప్రభు – తిరిగి వచ్చు పర్యంతము = ధర నా
యేసు మరణంబును – యింకఁ చిరకాలంబుఁ జాటింతము ॥స్తోత్రా॥

– సమూయేలు పాక్యనాథము

## 284 *Here, O my Lord, I see Thee face to face*

1 యేసూ, నిన్ జూతు నిందుఁ దే
టగా
అగోచరార్థముల్ నే ముట్టుదున్
కృపన్ నేఁ బట్టుకొందు గట్టిగా
నీ మీఁద వేయుదున్ నా భారము.

2 నే దైవాహార మిందె తిందును
ఆత్మీయ ద్రాక్షపాత్ర త్రాగుదున్
భూభారముల్ నేఁ బారవేయు దున్
క్షమా సౌఖ్యంబు గల్గుఁ క్రొత్తగా.

3 సంగీత భోజనాల కాలము
ప్రభుండు నాకై బల్ల వేసెను
విందారగించుచున్ నీ తోడి నా
మాధుర్య స్వల్ప మైత్రిన్ బెంచు
దున్.

4 సాయం బీవే, వేరే నా కెందుకు
వేరే చేమీఁద నానుకొనను
ప్రభూ, నిజంబుగా నిదే చాలును
నీ శక్తిలోనె బలం బుందున్

5 పాపంబు నాది, నీతి నీదెగా
నేరంబు నాది శుద్ధి నీదెగా
నీ రక్త నీతియే నా వస్త్రముల్
నా కాశ్రయంబు శాంతస్థితులు

– హోరేషియస్ బోనర్



## 285 క్రైస్తవ ప్రేషితోద్యమము

దేశీయ ప్రేషితోద్యమ గీతి

(చాయ : ఈ సంఘంపు బునాది)

1. శ్రీ రాజిల్లుచు యేసు
క్రీస్తు వేంచేసెను
భారతిని జయించి
ప్రజాళిన్ బ్రోచును!
ఆరాజు శాశ్వితుండు
భూరిదయాళుఁడు
వీరాగ్రేసరుండాజిన్
విజయ ధ్వజంబదె!

2. ఆ హిమాచలమందు
నాటెక్కె మెత్తెను
కాహళ ధ్వనియందుఁ
గ్రందుకొనెనటన్!
సౌహార్ద భావమూని
జనాళిన్ బ్రోచుఁగ
ఆహా యీ యేసుప్రేమ
యాశ్చర్యమైనది!

3. ఆంధ్ర కాశ్మీర వంగ
ఆ సేతువాసులు
ఆంధ్రప్రాయులైయున్న
యరణ్యావాసులున్
బంధ విముక్తులౌచుఁ
ప్రభువైన యేసుని
బంధుర సేవచేయు
వారలయ్యెదరు

4. వీరెల్లఁ క్రీస్తునందు
విశ్వాసముంచిన
ఆ రాజు వీరిన్ శాశ్వ
తానంద సామ్రాజ్య
ధౌరేయులన్ గావించు
ఔర! యీ వార్తను
స్ఫారానందంబుతోడఁ
జాటుదు రెవ్వరు!

5. భేరీ తూరారవాది
గా రక్షావార్తను
దోరంపుఁ గోర్కెఁ జాటు
మో దేశ సంఘమా!
సౌరభ్యమౌ నీ ప్రేమ
సారంబు జూపుము
ధీరతన్ యుద్ధమందుఁ
బోరాడి గెల్వుము

– జాన్ చౌదరి